క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామగిరి (నల్లగొండ) : పెరిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక జిల్లా కేంద్ర భవనంలో ఆదివారం రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఆవిష్కరించారు. అనంతరం నిడమనూర్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఎన్నికైన అంకతి సత్యంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ముత్తినేని శ్యామ్ సుందర్, కీత కోటయ్య, నెమ్మని కాంతారావు, డాక్టర్ మనోహర్, భిక్షపతి పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా రాజశేఖర్



శాలిగౌరారం : సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఆ సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని తుడిమిడి గ్రామానికి చెందిన బిక్కి రాజశేఖర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నారగోని నాగరాజు, గౌరవ అధ్యక్షుడు గడ్డం వీరయ్య, ప్రధాన కార్యదర్శి బందారు యాదగిరి, కార్యదర్శి బందారు ధనుంజయ్యలతో పాటూ మరికొంత మంది సభ్యులను ఎన్నుకున్నారు.

మద్యం పట్టివేత

మర్రిగూడ : అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తుండగా పోలీసులు దాడులు చేసి సుమారు 90లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్న ఘటన ఆదివారం మండలంలోని కమ్మగూడ పరిధిలోని బోజ్యతండాలో చోటు చేసుకుంది. ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కమ్మగూడ పరిధిలోని బోజ్యతండాకు చెందిన సభావత్ సునీల్ అనే వ్యక్తి ఇంట్లో మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు పోలీసులు ఆదివారం దాడులు చేసి సుమారు 90లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

కేతేపల్లి : కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం గ్రామం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహన సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. యానాంకు చెందిన రెడ్డి రవిశంకర్ రెడ్డి వృత్తిరీత్యా హైదరాబాద్‌లో నివాసం ఉంటుందన్నారు. సంక్రాంతి పండగకు రవిశంకర్ రెడ్డి ఆదివారం తన భార్య, కూతురుతో కలసి బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యలో మండలంలోని చీకటిగూడెం గ్రామం వద్దకు చేరుకోగానే వెనకాలే వస్తున్న గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీ కొట్టింది. ఈప్రమాదంలో బైక్ నడుతున్న రెడ్డి రవిశంకర్‌రెడ్డికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా సైదులు

శాలిగౌరారం : డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడెంకు చెందిన బట్ట సైదులు నియమితులయ్యారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్, తుంగతుర్తి డివిజన్ మాజీ అధ్యక్షుడు చలకాని మల్లయ్యలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన క్యాలెండర్‌ను ఆదివారం లిఫ్ట్ మార్కెట్ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈగ వెంకటేశ్వర్లు, తిరందాసు యాదగిరి ఆవిష్కరించారు.

స్వామి వివేకానందుడికి ఘన నివాళి



నల్లగొండ టూ టౌన్ : స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



నల్లగొండ టూ టౌన్ : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



నల్లగొండ టూ టౌన్ : నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ : వివేకానందుడి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బుర్రి శ్రీనవాస్‌రెడ్డి, తపస్ నాయకులు

నల్లగొండ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ రోడ్డులో వివేకానంద విగ్రహానికి తపస్ అధ్యక్షులు ఇరుగు శ్రీరామ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ శారీరక్ ప్రముక్ బీ. కన్నయ్య, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, ఆర్డీఓ అశోక్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు , ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, గోపాల్ రెడ్డి, నర్సిరెడ్డి రాజశేఖర్ పాల్గొన్నారు. అనంతరం వివిధ పాఠశాలలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఆర్డీఓ, ఎంఆర్ఓ బహుమతులు అందజేశారు.

నల్లగొండ టూటౌన్ : స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవం సందర్భంగా నల్లగొండలోని వీటీకాలనిలో ఉన్న వివేకానంద విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, సైదిరెడ్డి, దేవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, మెరుగుగోపి, వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు హైదరాబాద్‌లోని వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, పిల్లిరామరాజు యాదవ్, విద్యాసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశం పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలోని వీటీ కాలని వద్ద ఉన్న వివేకానంద విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ అశోక్ రెడ్డిలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కుంభం నర్సిరెడ్డి, ఏఎస్పీ రాములునాయక్, అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నారు.

స్వామి వివేకానందుడికి నివాళి

నల్లగొండ టౌన్ : స్వామి వివేకానంద 162 జయంతిని పురస్కరించకుని ఆదివారం హైదరాబాద్ రోడ్డులోని వివేకానంద విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మినారాయణ, కోశాధికారి రమేష్‌గౌడ్, జిల్లా కార్యదర్శి వల్లకీర్తి శ్రీనివాస్, సతీష్‌యాదవ్, శివకుమార్ పాల్గొన్నారు.

నకిరేకల్ : బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుడిగే సైదులు, నాయకులు మండల వెంకన్న శ్రీనివాస్‌రెడ్డి, మురళి, వెంకన్న, నాగరాజు, సాయన్న, విజయ్, తాటికొండ రామ్మూర్తి, శంకర్, పుట్ట సైదులు పాల్గొన్నారు.

చిట్యాల : భారత దేశ ఔన్నత్యాన్ని నలుదిశల చాటిన స్వామి వివేకాంద 162వ జయంతి వేడుకలను చిట్యాల మున్సిపాలిటిలో, వెలిమినేడులో, గుండ్రాంపల్లిలో గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాలలో వివేకానందుడి చిత్రపటానికి పట్టణ బీజేపీ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, వెలిమినేడులో వివేకానందుడి విగ్రహానికి ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అంశల అనిల్‌కుమార్, గుండ్రాంపల్లిలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి లక్ష్మయ్యగౌడ్, ఓబీసీ జిల్లా ప్రధానకార్యదర్శి అంజన్‌కుమార్, యువ సైనిక్ యూత్ ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు సాయిగౌడ్ ఉపాధ్యాక్షుడు అనిల్‌గౌడ్‌లు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కట్టంగూర్ : స్వామి వివేకానంద 162వ జయంతిని స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కట్టంగూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో గున్నాల నాగరాజు, బత్తిని నాగరాజు, పెద్ది సతీష్, పర్నె సంతోష్‌రెడ్డి, సుంకర బోయిన మహేష్, రూపని శ్రీశైలం, ఉదయ్, యర్కల వాసు, సతీష్, వేణు ఉన్నారు.

మునుగోడు : స్వామి వివేకనంద 162వ జయంతిని ఆదివారం మునుగోడు బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జానయ్య, జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్‌గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వామి వివేకానంద ఆశయాలను సాధించాలి

మర్రిగూడ : స్వామి వివేకానంద ఆశయాలను యువత సాధించేందుకు కృషి చేయాలని నాంపల్లి సీఐ అనంతుల నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు కొట్టాల గ్రామంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి, ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేశారు.



మునుగోడు : అంబేద్కర్ చౌరస్తాలో..



చిట్యాల : వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



మర్రిగూడ : రక్తదానం చేస్తున్న సీఐ నవీన్‌కుమార్

ఓటమి విజయానికి నాంది కావాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



గెలుపొందిన జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ : ఓటమి విజయానికి నాంది కావాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ ఎన్జీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన కేవీఆర్ కప్ సీజన్ -1 క్రికెట్ పోటీల ముగింపు వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు, యువతకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గచ్చిబౌలిలో స్పోర్ట్ యూనివర్సిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. కేవీఆర్ కప్ సీజన్-1 క్రికెట్ నిర్వాహకులు నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి టీంను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి విజేతగా నిలిచిన ఎన్‌కేఎన్ జట్టుకు షీల్డ్, రూ. 1,00,116 , రన్నర్‌గా నిలిచిన స్టార్ 11 జట్టుకు షీల్డ్, రూ. 50,116లు, 3వ స్థానంలో నిలిచిన కేఏఆర్‌యు జట్టుకు షీల్డ్, రూ. 30,000, నాలుగో స్థానంలో నిలిచిన జట్టుకు షీల్డ్, రూ. 20,000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బాలు నాయక్, బీర్ల ఐలయ్య, లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, టీపీసీసీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బ రూప అశోక్ సుందర్, పానగల్ పీఏసీఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, ఇంతియాజ్ హుస్సేన్, రాకేష్, నరేందర్ యాదవ్, సాయి, ఉమర్ షరీఫ్, అశోక్, సుధాకర్ రావు, శివ, అజయ్ పాల్గొన్నారు.

బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షుల నియామకం



నరేష్‌గౌడ్, చిట్యాల



పిట్టల వెంకట్ కేతేపల్లి



రమేశ్, జిల్లా కౌన్సిల్ మెంబర్



తోట వినోద్, శాలిగౌరారం

చిట్యాల : మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు(శివనేనిగూడెం)కు చెందిన గుండాల నరేశ్‌గౌడ్‌ను బీజేపీ చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ నల్లగొండ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ కట్టా సుధాకర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డిలు ఒక ప్రకటనలో ఆదివారం ప్రకటించారు. . మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన పీకె వెంకన్న బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడిగా, మున్సిపాలిటీకి చెందిన కూరెళ్ల శ్రీను, వెలిమినేడు గ్రామానికి చెందిన అనిల్‌కుమార్ ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నియమించారు.

కేతేపల్లి మండల అధ్యక్షుడిగా వెంకట్

కేతేపల్లి : భారతీయ జనతా పార్టీ కేతేపల్లి మండల నూతన అధ్యక్షుడిగా చెరుకుపల్లి గ్రామానికి చెందిన పిట్టల వెంకట్ నియమితులయ్యారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఆదివారం వెంకట్‌కు నియామక ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా రమేశ్

శాలిగౌరారం : మండలకేంద్రానికి చెందిన బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్ ఆపార్టీ జిల్లా కౌన్సిల్‌మెంబర్‌గా నియమితులయ్యారు. అదేవిధంగా మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన తోట వినోద్ బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తమ నియామకానికి సహకరించిన మండల నాయకులు, కార్యకర్తలకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

‘సాందీప్’ విద్యార్థులకు బంగారు పతకాలు



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

నల్లగొండ టూటౌన్ : ప్రతిష్టాత్మకమైన సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ 2024-25 విద్యా సంవత్సరానికి నిర్వహించిన అంతర్జాతీయ మాథ్స్ ఒలింపియాడ్‌లో నల్లగొండ పట్టణంలోని సాందీప్ హైస్కూల్ విద్యార్థులు 44మంది లెవెల్ 2కు అర్హత సాధించారు. వీరిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి 19మంది బంగారు పతకాలు పొందారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను సత్కరించి అభినందనలు తెలిపారు.

సీఎం, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం



నల్లగొండ : పాలాభిషేకం చేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు



మునుగోడు : పాలాభిషేకం చేస్తున్న చేనేత కార్మికులు



నార్కట్‌పల్లిలో..

నల్లగొండ : పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి , మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేతన్నల అభయహస్తం, నేతన్న పొదుపు, (త్రిఫ్ట ఫండ్), నేతన్న భద్రత, నేతన్న భరోసా స్కీమ్‌లను ప్రకటించినందుకు చేనేత పవర్ లూమ్ కార్మికులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షుడు రాపోలు దత్తగణేష్, కైరంకొండ చంద్రశేఖర్, చంద్రశేఖర్, నాగరాజు, భద్రయ్య, యోగానందం పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నేతన్నలకు పథకాలను ప్రారంభించినందుకు ఆదివారం మండలంలోని బి.వెల్లెంలలో పద్మశాలి సంఘం వద్ద చేనేత కార్మికులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చెరుపల్లి రఘుపతి, మిర్యాల నర్సింహ్మా, పున్న నాగర్జున, ఈపూరి నర్సింహ్మా, చెరుపల్లి రాములు, రాంనారాయణ, గోపాలకృష్ణ, వెంకటేష్, పాల్గొన్నారు.

మునుగోడు : చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నూతనంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం చేనేత కార్మిక సంఘం నాయకులు సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెర్కు సైదులు, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, నాయకులు సింగం శివయ్య, చిలుకూరి మధు, కర్నాటి రాజు, మిర్యాల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సింగం గిరి, ఆరేళ్ల సైదులు, పాల్వాయి జితేందర్ రెడ్డి, చెర్కు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిప్పర్తి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు



శాలిగౌరారం: నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలో..

తిప్పర్తి : మండలంలోని పజ్జూరు ఉన్నత పాఠశాలలో 1998-99 పదోతరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. నాటి స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఒకరికొకరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి ఉపాధ్యాయులతో ఆనందాలు పంచుకొని సంతోషంగాగడుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సోమేశ్వర్ రావు, ఉపాధ్యాయులు సుధాకర్‌రావు, ఆశీర్వాదం, సుందరదేశకులు, నర్సులఖాన్, భిక్షంరెడ్డి, శ్యామ్, మనీషా విద్యార్థులు పాల్గొన్నారు.

శాలిగౌరారం జెడ్పీహెచ్ఎస్‌లో..

శాలిగౌరారం : మండలంలోని శాలిగౌరారం జెడ్పీ ఉన్నత పాఠశాల 2004-05 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదేళ్ల పాటు కలిసి చదువుకున్న నాటి విద్యార్థులు 20ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఒకే వేదిక మీద కలుసుకున్నారు. ఈ సందర్భంగా నాడు విద్యాబోదన చేసిన ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండా శంకరయ్య, తాందారి మల్లయ్య, గుండ్ల సురేశ్, గంట మల్లేష్, కంది సైదులు, లక్ష్మినారాయణ, డి.సైదులు, పడాల అయోధ్య, వరికుప్పల వెంకన్న, రాణి, కృష్ణవేణి, నాగమణి, శైలజలతో పాటూ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ విద్యాధాయిని పాఠశాలలో..

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ విద్యాధాయిని ఉన్నత పాఠశాల 2005 - 2006 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

సంక్షిప్త సమాచారం

మహిళల హక్కుల సాధనకు పోరాటం

రామగిరి(నల్లగొండ) : మహిళల హక్కుల సాధనకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) పోరాడుతుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు పద్మావతి అన్నారు. నల్లగొండ మండలం చందనపల్లిలో ఐద్వా సభ్యత్వ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ, తంతేనపల్లి సైదమ్మా, పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్

రామగిరి(నల్లగొండ) : తెలంగాణ నేత్ర అవయవ బాడీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నల్లగొండ లయన్స్ క్లబ్ ఐడోనేషన్ కో ఆర్డినేటర్ చిరునోముల చంద్రశేఖర్ ఎన్నికయ్యాయారు. ఆదివారం హైదరాబాద్‌లో జనరల్ బాడీ సమావేశంలో ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానంతో పాటు అవయవదానం ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ది రెడీమేడ్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

చండూరు : చండూరు మండల ది రెడీమేడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మున్న మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు బొల్ల నరసింహ, కోశాధికారి రాపోలు జగదీశ్వర్, కార్యదర్శి గంట నాగరాజు, సహాయ కార్యదర్శి తిరందాసు ఆనంద్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కర్నాటి శ్రీనివాసులు, కర్నాటి సతీష్, పున్న సైదులు, చిలుకూరి భాస్కర్, గంజి వేణు, సంగెపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

మునుగోడు : త్వరలో నిర్వహించనున్న మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల మహా ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాలల్లో చదివిన ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆత్మీయ సమేళన హడక్ కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం నిర్వహించి నిర్వహణపై పలువురి అభిప్రాయాలు సేకరించారు.

ఎస్‌టీయూటీఎస్ డైరీ ఆవిష్కరణ

నల్లగొండ : ఎస్‌టీయూటీఎస్ నల్లగొండ 2025 డైరీని ఆదివారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. ఎస్‌టీయూటీఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కొనకంచి వీరరాఘవులు, బానుప్రకాష్‌గౌడ్‌లు పెండింగ్ బిల్లులు, డీఏలను మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు.

స్థలం కేటాయించాలని మంత్రికి వినతి

నల్లగొండ : తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఆదివారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరన్‌రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. దీంతో మంత్రి స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

చైనా మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు

కనగల్ : ప్రమాదకర చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సౌజన్యలు హెచ్చరించారు. ఆదివారం కనగల్ ఎక్స్‌రోడ్డులోని మాంజా విక్రయ షాపులను వారు తనిఖీ చేశారు.

చిట్యాల: గాలి పటాలను ఎగురవేసేందుకుగాను చైనా మంజా ధారాలను విక్రయిస్తే షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసకుంటామని ఎఫ్ఎస్ఓ మల్లారెడ్డి హెచ్చరించారు. చిట్యాల పట్టణంలో గాలి పటాలను, ధారాలను విక్రయించే షాపులను ఆదివారం ఆయన తనిఖీ చేశారు.

ముగిసిన బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

చండూరు (గట్టుప్పల్) : లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గట్టుప్పల్ మండల కేంద్రంలో జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించారు. గెలుపొందిన టీంలకు బహుమతులు అందజేశారు. ముగింపు కార్యక్రమంనకు తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి వి రమణ , స్టార్ కమిటీ మెంబర్ వీరభద్రరావు ,మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం హాజరయ్యారు.

సంక్రాంతి క్రీడలు ప్రారంభం

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి క్రీడలను సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు సరోజ ప్రారంభించారు.

పుస్తకాలు అందజేత

మునుగోడు : వివిధ పోటీపరీక్షలకు ఉపయోగపడే రూ.18వేల విలువగల పుస్తకాలను మునుగోడు పట్టణానికి చెందిన స్వస్తిక్ మొబైల్స్ యజమాని రేవేల్లి వినయ్‌కుమార్ ఆదివారం స్థానిక గ్రంథాలయానికి అందజేశారు.

బెడ్ షీట్ల పంపిణీ

నకిరేకల్ : నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం తాటికల్ లయన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రకాశ్‌రావు, ట్రస్ట్ అధ్యక్షుడు ఎన్.రాంమోహన్‌రావు ఉన్నారు.

అక్రమ అరెస్ట్‌లు తగవు

చిట్యాల : కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై పోరాటం చేస్తున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అక్రమ అరెస్ట్ తగదని చిట్యాల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కందాటి రమేష్‌రెడ్డి, చిట్యాల పట్టణ దుర్గా ఆలయ మాజీ డైరెక్టర్ శేఖర్‌లు ఆదివారం వేర్వేరు ప్రకటనలో ఖండించారు. కాంగ్రెస్ నాయకులు భౌతికదాడులను ప్రజలు చూస్తున్నారని తెలిపారు.

అలరించిన ముగ్గుల పోటీలు



నల్లగొండ టౌన్ : పద్మానగర్‌లో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు



శాలిగౌరారం : బహుమతులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



రామగిరి(నల్లగొండ) : సేవాభారతి ఆధ్వర్యంలో..



రామగిరి(నల్లగొండ) : విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



నల్లగొండ టూ టౌన్ : శ్రీనగర్ కాలనీలో..



నల్లగొండ టౌన్ : 19వ వార్డులో..



నకిరేకల్ : సాయి మందిరం ఆవరణలో..



చండూరు : గాంధీజీ విద్యాసంస్థలో..



నల్లగొండ : మహిళలకు బహుమతులు అందజేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు